## ధరణిని తీసేస్తే నష్టం ఎక్కువే..



దామెర : కాంగ్రెస్ ధరణిని తీసేస్తామని చెప్పడం వలన రైతులకు నష్టం ఎక్కువ జరుగుద్ది. పాతరోజుల మాదిరిగా భూముల వద్ద గొడవలు జరుగుతాయి. ఎందుకో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంటు, ధరణి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు. ధరణిని తీసేస్తే భూ కబ్జాలు పెరుగుతయ్. పట్వారీ వ్యవస్థను కాంగ్రెస్ తీసుకువస్తే రికార్డుల్లో లంచాలు ఇచ్చి ఎవరికి ఇష్టం వచ్చిన విధంగా వారు భూముల విస్తీర్ణం ఎక్కించుకుంటారు. అటువంటి విధానాన్ని మేము వ్యతిరేకిస్తాం. ఇప్పుడు ధరణి ఉండడం వలన బాగానే ఉంది. ఎవరి భూములు వారికి ఉన్నయ్. ఏ గొడవలు లేవు. కాంగ్రెస్ ధరణిని తీసివేస్తామని అంటే ఆ పార్టీకి తగిన శాస్తి జరిగేలా చేస్తాం.

**- ల్యాదెళ్ల కుమారస్వామి, రైతు, ల్యాదెళ్ల**

## మూడుగంటల కరెంటుతో వ్యవసాయం చేయలేం



గీసుగొండ : కాంగ్రెస్‌కు ఓటేస్తే వ్యవసాయం చేయలేం. మళ్లీ వలసలు మొదలైతాయి. కరెంటు రాదు.. పంటలు పండవు.. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక మళ్లీ ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుంది. తెలంగాణలో సీఎం కేసీఆర్ దయతో రైతులం దరం పచ్చగా ఉన్నం. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసినం.. ఎవుసం చేయలేక వరంగల్‌కు కూలీ పనులకు వెళ్లిన రోజులవి. ఆ రోజులు మాకు వద్దు. సీఎం కేసీఆర్ వచ్చినంక కరెంటు కష్టం తప్పింది. ఇండ్ల కాడ బావుల కాడ కరెంటు మస్తు ఉంటాంది. కరెంటు ఇచ్చే సీఎం కేసీఆర్ ఉన్నంక, కాంగ్రెస్‌తో మాకు పనిలేదు. రైతులమంతా బీఆర్ఎస్‌తోనే ఉన్నం. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటాం.

**-పూండ్రు జైపాల్‌రెడ్డి, ఎలుకుర్తి**







కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## కౌంటింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ, నవంబర్ 25 : డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు కౌంటింగ్ అధికారులు అప్రమత్తంగా, పూర్తి పారదర్శకంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపుపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ కు సంబంధించి విధి విధానాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఫారం 18 గురించి అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు తెలియజేయాలన్నారు. ఓట్ల లెక్కింపు గురించి రెండో దఫా శిక్షణ డిసెంబర్ 2న మార్కెట్ యార్డులో ఉంటుందన్నారు. శిక్షణ హాజరైన కౌంటింగ్ అధికారులకు మోడల్ ఈవీఎం ద్వారా ఓట్ల లెక్కింపు గురించి అదనపు కలెక్టర్ మహేందర్‌జీ వివరించారు.

**ఈవీఎంల కమిషనింగ్ పూర్తి**

ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఎనుమాములలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌లలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించగా సిక్తా పట్నాయక్ పరిశీలించారు.

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

హనుమకొండ, నవంబర్ 25 : వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి హనుమకొండలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో, పరకాలకు సంబంధించిన స్థాని తహసీల్దార్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు సెంటర్లలో శనివారం సాయంత్రం వరకు 1468 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 29 వరకు ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.





సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రావు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

హనుమకొండ, నవంబర్ 25 : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొనేలా అధికారులు కృషి చేయాలని టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఏ జగన్‌మోహన్‌రావు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలోని టీజీవో భవన్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులందరూ తప్పకుండా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించాలని కోరారు. సమావేశంలో గెజిటెడ్ అధికారుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. అలాగే, జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన టీజీవో వరంగల్ అధ్యక్షుడు దాసరి మురళీధర్‌రెడ్డిని సన్మానించారు. అంజద్ అలీ, ప్రవీణ్ కుమార్, ఫణి కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, నాగనారాయణ, కిరణ్ కుమార్ గౌడ్, కోలా రాజేశ్‌కుమార్, కంచె వేణు, రఫీ, స్వామి, అన్వర్ హుస్సేన్, సంపత్ కుమార్, మాధవి, సుమలత, వెంకటేశ్వర్‌రావు, మాధవరెడ్డి, జీవ రత్నం, రాజేశ్‌కుమార్, రఘుపతిరెడ్డి, డాక్టర్ మహేశ్, ఆస్నాల శ్రీనివాస్, సుధీర్‌కుమార్, బాలు నాయక్, హాలు నాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- **పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
- **బీఆర్ఎస్‌లో చేరిన పలువురు యువకులు**



గీసుగొండ : పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా



పరకాల : పార్టీలో చేరుతున్న వెంకటాపూర్ నాయకులు

గీసుగొండ, నవంబర్ 25 : పరకాలలో జరిగిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కోరారు. శనివారం గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్ల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ధర్మారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం తలరాత మార్చే శక్తి యువత చేతిలో ఉందన్నారు. పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు అభివృద్ధిపై అవగాహన లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో బాస్కుల విజయ్, రంజిత్, ప్రవీణ్, నవీన్, రమేశ్, కార్తీక్, శ్రీకాంత్, హరీశ్, నవీన్, హరిప్రసాద్, అజయ్, చరణ్, దేవేందర్, సందీప్, మదన్, సంపత్ ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అకులపల్లి మనోహర్, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎల్లగొండ ప్రవీణ్, గజ్జి రాజు, కర్ణాకర్, ఉజ్వల్, చింత రాజు పాల్గొన్నారు.

**వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు..**

పరకాల : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సిలివేరు శ్రీకాంత్, కీర్తి దినాకర్, మధుకర్, వెంకటేశ్, రవివర్మ, సమర వర్ధన్, సిద్ధు, అరుణ్, శివాజీ, శ్రీకాంత్, ఆకాశ్, అరవింద్, జోహర్, రాకేశ్, చిరంజీవి, రమేశ్, నరేశ్, భాను, వేణు, పృథ్వీ, చందు, ఆదర్శ్, జీవన్ వర్మ, ప్రవీణ్, రాంబాబు, నవీన్, కరుణాకర్, భిక్షపతి ఉన్నారు.

**సంగెం మండలంలో..**

సంగెం : మండలంలోని రాంచంద్రాపురం, పల్లార్‌గూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. చేరిన వారిలో ఉడుతబోయిన రామస్వామి, సంగరబోయిన రమేశ్, అంబటి పెద్ద శ్రీకాంత్, అఖిల్, ప్రశాంత్, స్వామి, చిన్న శ్రీకాంత్, అజయ్, నాగార్జున్, దేవేందర్, భరత్, నాగరాజు, హరీశ్, సిద్ధు, కృష్ణప్రసాద్, నితిన్, అఖిల్, రాజు, పల్లార్‌గూడ గ్రామానికి చెందిన ఆలకుంట వీరమల్లు, బొంత ఎల్లయ్య సమ్మయ్య, ఓర్సు కొమురుమల్లు, శ్రీను, రాజు, రవి, ఆలకుంటు బాబు, చిన్న రవి, సమ్మయ్య, ఎల్లస్వామి, బొంత సమ్మయ్య, బానోత్ నర్సింహ, శ్రీధర్, మాలోత్ సమ్మయ్య ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కందకట్ల నరహరి, బోంపెల్లి దిలీప్‌రావు, సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, కక్కెర్ల సదానందం, కాలే కిషన్‌రావు, దోపతి సమ్మయ్య, జక్క మల్లయ్య, కత్తి రమేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలి

- **ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి**
- **గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం**

పరకాల, నవంబర్ 25 : అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని, చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అండతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలను అభివృద్ధి చేశారన్నారు. ఆయనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత, మార్క ఉమాదేవి, శనిగరపు రజిని, గంట కళావతి పాల్గొన్నారు.

**గూడెప్పాడ్, నీరుకుళ్లలో..**

ఆత్మకూరు : మండలంలోని గూడెప్పాడ్‌లో చల్లా జ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బీరం రజినీకర్‌రెడ్డి, జనగాం సాంబయ్య, చిమ్మని భిక్షపతి, రేమిడి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. అలాగే, మండలంలోని నీరుకుళ్లలో బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ ఆధ్వర్యంలో యువకులు ఇంటింటా ప్రచారం చేశారు. అర్షం సునీల్, మానగాని రాకేశ్, అల్లం అఖిల్, అర్షం మధు, మానగాని గోపాల్, ఉడుత శశికుమార్, అర్షం ప్రశాంత్, వేల్పుల కన్ని, జన్ను తరుణ్, బైరగాని శ్యాం, ఎస్కీ అశోక్, కిషన్, లోలటి మహేశ్, అల్లం నితిన్, పెనుకుల శివ, నద్దునూరి రాజు, సమీర్ పాల్గొన్నారు.



పరకాల : పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చల్లా జ్యోతి

**గొర్రెకుంటలో..**

గీసుగొండ : గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంటలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ మనోహర్, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి నాయకులు బాలయ్య, లవ్‌రాజు, విజయ్, నర్సయ్య, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండల కేంద్రంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గడ్డం సదానందం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే కోగిల్వాయిలో పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, ల్యాదెళ్లలో ఎంపీపీ కాగితాల శంకర్, ఊరుగొండలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ ఆధ్వర్యంలో ప్రచారం చేసి చల్లా ధర్మారెడ్డి కారుగుర్తుకు ఓటే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.



దామెర : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గీసుగొండ : గొర్రెకుంటలో..



ఆత్మకూరు : నీరుకుళ్లలో..